విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 163 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-


## ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

- సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు

హైదరాబాద్,

రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్

-మిగతా 3 లో




## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ,

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు,

-మిగతా 3 లో



## ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు

- ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ తేవాలన్న పిటిషన్ కొట్టివేత
- చంద్రబాబు, జన్మోహన్ రెడ్డి ఈవీఎం ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారు
-కెఎ పాల్ వాదనల

న్యూఢిల్లీ :

దేశంలో నిర్వహించే ఎన్నికల్లో ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్‌ను తిరిగి తీసుకురావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం

-మిగతా 3 లో

# హస్తినలో రేవంత్ బిజీ బిజీ



వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సహకరించండి

- బాపూఘాట్ అభివృద్ధికి భూమి ఇవ్వండి
- మామునూరు విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి
- పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌లు మంజూరు చేయండి
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి వినతి

: న్యూఢిల్లీ

హస్తిన పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో వరుస భేటీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

-మిగతా 3 లో

# కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ రెడ్డి పని




- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం
- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్

(: సిరిసిల్ల,

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

-మిగతా 3 లో



## తరుముకొస్తున్న పెను తుఫాను.

- ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- ఏపీలో 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

అమరావతి, :

ఏపీని వానలు ఇప్పట్లో వదిలేలా లేవు. చలికాలం ప్రారంభమైనా వానల జోరు తగ్గడం లేదు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. ఇది ఆదివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారింది.

-మిగతా 3 లో



## ప్రధాని మోదీ రాజ్యాంగాని పూర్తిగా చదవలేదు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్

-మిగతా 3 లో

## క్షీణించిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఆరోగ్యం..!!

- అపోలో ఆస్పత్రిలో చేరిన శక్తికాంతదాస్!
- అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపిన ఆస్పత్రి వర్గాలు




న్యూఢిల్లీ,

భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ ఆరోగ్య సమస్యతో చెన్నైలోని ఆస్పత్రిలో చేరారు. ఆయన చిన్నపాటి సమస్యతో అపోలో ఆసుపత్రిలో చేరారు. ఈ మేరకు అపోలో ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్

-మిగతా 3 లో

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి



- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

: న్యూఢిల్లీ,

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం

-మిగతా 3 లో

# ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన 20 బోగీలు..

## రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం..!



**బిలాస్‌పూర్,**
ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలో ఓ రైలు 20 బోగీలు పట్టాలు తప్పింది. బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళ్తోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. మంగళవారం ఉదయం బొగ్గుతో కూడిన గూడ్స్ రైలుకు చెందిన 20 వ్యాగన్లు పట్టాలు తప్పడంతో ప్యాసింజర్ రైళ్ల రాకపోకలపై ప్రభావం పడిందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, బిలాస్‌పూర్–కట్నీ సెక్షన్‌లో అప్ అండ్ డౌన్ లైన్లలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని వారు తెలిపారు. రైలు పట్టాలు తప్పడానికి గల ఖచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్ –ఎంసీటీఎమ్ (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# తెరపైకి రాహుల్ గాంధీ పౌరసత్వం

## ఈ అంశం పరిశీలనలో ఉంది: కేంద్రం



**న్యూఢిల్లీ**
కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పౌరసత్వం అంశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, ఈ నేపథ్యంలో ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలంటూ అలహాబాద్ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవాది, బీజేపీ నేత విఘ్నేశ్ శిశిర్ ఈ పిటిషన్ వేశారు. అలాగే కాంగ్రెస్ నేత పౌరసత్వం అంశంపై సీబీఐ విచారణ కూడా జరిపించాలని కోరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. ఆ దేశంలో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రెటరీగా ఉన్నారని చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్టు స్వామి తెలిపారు. ఇదే విషయమై 2019లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విచారణ డిసెంబర్ 19న జరగనుంది.

# ఇజ్రాయిల్ సైన్యం గాజాపై దాడి..

## -40 మందికిపైగా మృతి



**గాజా**
ఇజ్రాయిల్ సైన్యం ఏడాదికిపైగా గాజాపై దాడులు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల వల్ల వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ సైన్యం లెబనాన్, గాజాలో జరిపిన దాడుల వల్ల 40 మందికిపైగా మృతి చెందారు. గడచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల వల్ల లెబనాన్‌లో 31 మంది మృతి చెందారు. మరోవైపు గాజాపై ఇజ్రాయిల్ దళాలు ఉత్తరగాజాలో మూడుసార్లు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 11 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. భారీ వర్షంలోనూ ఇజ్రాయిల్ సైన్యం దాడుల్ని ఆపలేదు. దీంతో పాలస్తీనియన్లు చెల్లాచెదురై.. టెంట్లలో తలదాచుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో హెజ్బొల్లాతో 60 రోజుల కాల్పుల విరామ సంధిని ఆమోదించడానికి ఇజ్రాయిల్ కేబినెట్ సిద్ధంగా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి.

# ప్రజా జీవితాన్ని మెరుగుపర్చడానికి మూడు వ్యవస్థలూ కలిసి పనిచేయాలి

## -రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ**
రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజా జీవితాన్ని మెరుగుపర్చడానికి కార్యనిర్వహక, చట్టసభ, న్యాయవ్యవస్థలు కలిసి పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉద్బోధించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్)లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. దేశ వ్యవస్థాపక పత్రంలో ప్రతి పౌరుడి ప్రాథమిక విధులు స్పష్టంగా నిర్వచించబడిందని, ఇవి దేశ ఐక్యత, సమగ్రత, సామరస్యం, మహిళల గౌరవాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి ఉద్దేశించబడినవి అని తెలిపారు. కార్యనిర్వహక, చట్టసభ, న్యాయవ్యవస్థలతో పాటు ప్రజలంతా కూడా సక్రమంగా పాటించినప్పుడే రాజ్యాంగ ఆదర్శాలు బలవంతమవుతాయని అన్నారు. ప్రజల జీవితాన్ని మెరుగుపర్చడానికి కలిసిపనిచేయడం కార్యనిర్వహక, చట్టసభ, న్యాయవ్యవస్థల బాధ్యత అని రాష్ట్రపతి తెలిపారు. పార్లమెంట్ రూపొందించిన అనేక చట్టాల్లో ప్రజల ఆకాంక్షలు వ్యక్తమవుతున్నాయని, బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. న్యాయవ్యవస్థ మరింత ప్రభావవంతంగా మార్చేందుకు సుప్రీంకోర్టు చేస్తున్న ప్రయత్నాలు సంతోషం కలిగిస్తున్నాయని అన్నారు. భారతదేశ రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రమని, మారుతున్న కాల అవసరాలకు అనుగుణంగా నూతన ఆలోచనలను స్వీకరించే వ్యవస్థను రాజ్యాంగ నిర్మాతలు అందించారని చెప్పారు.

### దేశ పరివర్తనకు దోహదం పడిన రాజ్యాంగం : సీజేఐ

స్వాతంత్ర్యం తరువాత శక్తివంతమైన ప్రజాస్వామ్య, భౌగోళిక రాజకీయ నాయకుడిగా భారత్ ఉద్భవించిందని, ఈ పరివర్తనకు దేశ రాజ్యాంగం సహాయపడిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తెలిపారు. దేశ విభజన, తీవ్రమైన నిరక్షరాస్యత, పేదరికం, ప్రజాస్వామ్యానికి పరీక్షలు వంటి పరిణామాలు తరువాత భారత్ స్వీయ–హామీ కలిగిన దేశంగా మారిందని, ఈ పరివర్తనకు రాజ్యాంగం దోహదపడిందని చెప్పారు. సుప్రీంకోర్టులో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థలో కోర్టులకు రాజ్యాంగం విశిష్ట స్థానాన్ని కల్పించిందని చెప్పారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బార్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, ఎస్‌సిబిఎ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ తదితరులు ప్రసంగించారు.

### తొలిసారిగా జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగం అమలు : ప్రధాని మోడీ

జమ్మూకాశ్మీర్‌లో తొలిసారిగా దేశ రాజ్యాంగాన్ని అమలు చేశామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. సుప్రీంకోర్టులో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో మనం ఎమర్జెన్సీని చూశాం. ప్రజాస్వామ్యం ముందు తలెత్తిన ఈ సవాలను మన రాజ్యాంగం ఎదుర్కొంది. ఇది రాజ్యాంగం యొక్క శక్తి. ఈ తరువాత ప్రస్తుతం జమ్మూకాశ్మీర్ ఈ రోజు జమ్మూకాశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగం పూర్తిగా అమలువుతుంది. మొట్టమొదటిసారిగా అక్కడ(జమ్మూకాశ్మీర్)లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు' అని మోడీ చెప్పారు. 75వ రాజ్యాంగ దినోత్సవం యావత్ జాతికి గర్వకారణమని చెప్పారు. రాజ్యాంగం గౌరవం కాపాడ్డానికి ప్రయత్నిస్తున్నాని, దాన్ని ఎప్పుడూ అతిక్రమించలేదని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే కార్యక్రమంలో భారత న్యాయవ్యవస్థ వార్షిక నివేదిక 2023–24ను మోడీ విడుదల చేశారు.

# డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం విజయోత్సవ సభ..

## -నియామక పత్రాలు అందజేయనున్న సీఎం
## -9 వేల మంది అభ్యర్థులకు అందజేసే అవకాశం



**హైదరాబాద్,**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4 తో పాటు వివిధ పరీక్షల్లో రిక్రూటైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తుండటంతో పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందుకు పెద్దపల్లి జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తారు. ఆ రోజు నిరుద్యోగ యువతితో భారీ బహిరంగ సభ నిర్వహించి ఇటీవల వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. అందుకు భారీ బహిరంగ సభకు అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులతో కలిసి పెద్దకల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సభా స్థలాన్ని పరిశీలించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని తెలిపారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీఎం టూర్ ప్రజా పాలన విజయోత్సవ సభ సందర్భంగా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పెద్దకల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని సూచించారు.

# రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

## సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు



**హైదరాబాద్,**
తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# హస్తినలో రేవంత్ బిజీ బిజీ

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బాపూఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక, రవాణాభివృద్ధికి కృషి అంతకు ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్యతో కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం భేటీ అయ్యారు.

ఈ భేటీలో భాగంగా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ప్రజలకు రవాణా వసతుల మెరుగునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి (రెండు ఎయిర్ పోర్ట్ ల మధ్య 150 కి.మీ.దూరం ఉండాలనే నిబంధన) పొందిందని సీఎం వివరించారు. దీనికోసం 253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ (ఏఏఐ)కి అందజేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రిక్వెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆ భూమి వివరాల ఏఏఐని అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని%ॐ% అక్కడి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమన్నారు. అదనంగా అవసరమైన భూమి సేకరించి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌కు వెంటనే విమానాశ్రయం మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

వరంగల్ ఎయిర్‌పోర్ట్ వంద శాతం ఏర్పాటు చేస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ దిశలో భూసేకరణకు సర్క్యులర్ కూడా జారీ చేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో తన హయాంలో వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో భేటీ అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ%ॐ% వరంగల్‌లో పూర్తిగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ద్వారా విమానాశ్రయాన్ని నిర్మించి చూపిస్తామని చెప్పారు. వరంగల్ తోపాటు మరో మూడు (పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్) విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు వెల్లడించారు. ఈ ఎయిర్ పోర్ట్‌ల విషయంలో ఫీజబిలిటీ స్టడీ చేయాల్సి ఉందని, వీటికి సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే తర్వాత భూసేకరణకు వెళ్లొచ్చని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో ఉందన్నారు. ఆ శాఖ నుంచి అనుమతి ఉంటే అక్కడ కూడా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్ర సరిహద్దులుగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలకు దరిదాపుల్లో విమానాశ్రయం లేదని, ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# తరుముకొస్తున్న పెను తుఫాను.

(మొదటి తరువాయి)

ఇది పశ్చిమ నుంచి వాయవ్య దిశగా కదులుతుంది. క్రమంగా బలపడుతూ దక్షిణ బంగాళాఖాతంలో సోమవారం నాటికి వాయుగుండంగా మారనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో తుపాను సంభవించే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో బుధవారం నుంచి శనివారం వరకు కోస్తా జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలుతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో వాతావరణ కేంద్రం రైతులు, జన సామాన్యాన్ని అప్రమత్తం చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతూ బుధవారం (నవంబర్ 27) సాయంత్రానికి తమిళనాడు నుంచి శ్రీలంక తీరాలు వైపు వెళ్లనుంది. అక్కడ శ్రీలంక సమీపంలో తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించారు. ఇక వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాల్లో సోమవారం నుంచి వర్షాలు కురవనున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెల్పింది. వాయు గుండం ప్రభావంతో నవంబర్ 27నుంచి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కరిసే ఛాన్స్ ఉన్నట్లు సూచించింది. అటు రాయలసీమ జిల్లాలో చెదురుమదురు వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ కోస్తా తీరప్రాంతంలో బలమైన గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారినట్లు పేర్కొంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. అందువల్ల మంగళవారం నుంచి సముద్రం అలజడిగా ఉంటుందని, ఈ నెల 29వ తేదీ వరకూ మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. ఇదిలా ఉంటే మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా చలిగాలులు విజృభిస్తున్నాయి. ఇప్పటికే ఉదయం పూట చలి తీవ్రత అధికంగా ఉంటుంది. మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అటు తెలంగానలోనూ చలి రోజురోజుకీ పెరిగిపోతుంది.

# కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ రెడ్డి పని

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేననని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరెళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్ల బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా? కాంగ్రెస్ ను ఎప్పుడు పాతర పెడదామా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని.. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని.. వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో%ॐ%తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే.. చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని.. మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని.. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు.

## ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

(మొదటి తరువాయి)

నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరెంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

(మొదటి తరువాయి)

ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు

(మొదటి తరువాయి)

సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి వంటి నేతలు కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారని, ఈవీఎంలను ట్యాంపర్ చేయొచ్చని కెఏ పాల్ వాదించారు. బ్యాలెట్లను ఉపయోగించే అమెరికా వంటి దేశాల పద్ధతులను ఇండియాలోనూ అనుసరించాలని సూచించారు. ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తాయని, ఎలన్ మస్క్ వంటి ప్రముఖులు కూడా ఈవీఎం ట్యాంపరింగ్‌పై ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి సహా పలు రాజకీయ పార్టీలు, నేతలు కూడా తన వైఖరికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం "చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి ఓడిపోయినప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయని అంటారు. గెలిచినప్పుడు ఈవీఎంలు గురించి ఏమీ అనరు. దీన్ని మేము ఎలా చూస్తాము? ఈ పిటిషన్ కొట్టివేస్తున్నాం. ఇవన్నీ వాదించే ప్రదేశం ఇది కాదు" అని పేర్కొంది.

## ప్రధాని మోదీ రాజ్యాంగాని పూర్తిగా చదవలేదు

(మొదటి తరువాయి)

అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

(మొదటి తరువాయి)

గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

## క్షీణించిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఆరోగ్యం..!!

(మొదటి తరువాయి)

శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నారని, చికిత్స కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం అతను బాగానే ఉన్నారని, మరో 2-3 గంటల్లో డిశ్చార్జ్ అవుతారని వెల్లడించింది. అతని ఆరోగ్యానికి సంబంధించిన ప్రకటన కూడా %=దీ×% ప్రతినిధి విడుదల చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపింది. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారని చెప్పారు.ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని ఆర్బీఐ అధికార ప్రతినిధి తెలిపారు. మరో 2-3 గంటల్లో డిశ్చార్జి కానున్నారు. చింతించాల్సిన పనిలేదు. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం కూడా డిసెంబర్ 10తో ముగియనుంది.ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో, కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో ఆయన విశేషమైన కృషి చేశారు.

సంపాదకీయం

# సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులకు చిల్లు

ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టబోతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ అంశంపై ముస్లిం సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాస్వామిక సంస్థలూ తీవ్రంగా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మొండిగా ముందుకు పోతున్నది ఇటీవలి కాలంలో బాగా ప్రచారంలో ఉన్న పదం 'వక్ఫ్'. దీని అర్థం – నిలకడ, ఆపుదల, ధర్మసొత్తు, ధర్మార్థము అని. షరియత్ పరిభాషలో ఎవరైనా ఒక వ్యక్తి తనకు చెందిన ఆస్తిపై లేక వస్తువుపై తన హక్కును, యాజమాన్యాన్ని పూర్తిగా వదులుకొని దైవానికి దఖలుపరచడాన్ని 'వక్ఫ్' అంటారు. అంటే భూమి, వస్తువు లేక మరి దేన్నయినా వక్ఫ్ చేసిన తరువాత ఇక దానిపై దఖలు పరిచిన వ్యక్తికి గాని, వారసులకు గాని, మరెవరికైనా గాని ఏవిధమైన హక్కూ ఉండదు. అది పూర్తిగా దైవానికే చెందిన ఆస్తి. వక్ఫ్ ప్రధాన ఉద్దేశ్యం దైవాన్ని సంతోషపరచడం, సాటి మానవులపై ప్రేమను, సోదరభావాన్ని వ్యక్తపరచడం. ప్రవక్త కాలంలో ప్రారంభమైన వక్ఫ్ భావన ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ కొనసాగుతున్నది. భారతదేశాన్ని రమారమి వెయ్యేళ్ళపాటు పాలించిన ముస్లిం రాజులు అసంఖ్యాక మసీదులకు, ఖబ్రస్తాన్‌లకు, దర్గాలకు, విద్యాలయాలకు విలువైన భూములు, ఆస్తులు వక్ఫ్ చేశారు. ఆయా వ్యవస్థలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా నిరాటంకంగా కొనసాగడానికి ఈ ఆస్తులు దోహదపడాలని వాటిని అల్లాహ్ పేర అంకితం చేశారు. కనుక వక్ఫ్ ఆస్తులపై ఎవరికీ ఎటువంటి హక్కూ, అధికారము ఉండదు. వాటినికి కేవలం అర్హత కలిగిన పేదసాదల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. కాని ఈ స్ఫూర్తికి భిన్నంగా ఆంగ్లేయులకాలంలో వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగం మొదలైంది. అప్పుడు ముస్లింలు దీన్ని అడ్డుకోవడంతో వక్ఫ్ యాక్ట్ 1923 ఉనికిలోకి వచ్చింది. 1945లో పూర్తిస్థాయిలో వక్ఫ్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. అనేక సందర్భాల్లో సవరణలు కూడా చేశారు. ఈ యాక్ట్ ప్రధాన ఉద్దేశ్యం వక్ఫ్ ఆస్తుల్ని సంరక్షించడం, వాటి దుర్వినియోగాన్ని నివారించడం. కాని దురదృష్టవశాత్తూ ఈ యాక్ట్ ఉద్దేశ్యం నెరవేరలేదు. అప్పుడు మళ్ళీ 1985లో మరో కొత్త వక్ఫ్ చట్టం తీసుకువచ్చినా ముస్లింల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు. తరువాత 1995లో, 2010లో, 2013లో ఈ చట్టానికి సవరణలు చేశారు. అయినా నిరాశే మిగిలింది. ఇప్పుడు తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులపై కన్నేసి చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టనుంది. ఎలాగైనా వక్ఫ్ ఆస్తుల్ని ముస్లింల దగ్గరి నుంచి లాగేసుకుని, ఇప్పటికే తమ అస్మదీయుల కబ్జాల్లో ఉన్న వేలకోట్ల ఆస్తుల్ని క్రమబద్ధీకరించుకోవాలన్నది మో%–%షా అండ్ కో దుష్టపన్నాగం. అందుకే ఈ కొత్త బిల్లులో సుమారు నలభై సవరణలు ప్రతిపాదిస్తూ ముస్లింల సంక్షేమం కోసమే ఈ బిల్లు తెస్తున్నామని ఎప్పటిలాగే కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. బిల్లును గనక నిశితంగా పరిశీలిస్తే మోదీ ప్రభుత్వ దురుద్దేశం స్పష్టంగా అర్థమవుతుంది. సరాసరి ముస్లింల ధర్మంలో, వారి వ్యక్తిగత విషయాల్లో వేలుపెట్టడం, ధర్మపరంగా వారికున్నటువంటి ప్రత్యేకతను దెబ్బతీయడం ఈ సవరణల లక్ష్యంగా కనబడుతోంది. బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లు ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ బోర్డు మెంబర్లుగా, సీఈఓలుగా ఉండవచ్చునట. ప్రతిపాదిత చట్టం ప్రకారం ముస్లిమేతరులు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేయడానికి అర్హులు కానప్పుడు వారు బోర్డు ఎక్జిక్యూటివ్‌లుగా, సీఈవోలుగా ఎలా అర్హులు అవుతారన్నదానికి సమాధానం లేదు. అంటే చట్ట సవరణ ద్వారా సంఘీయులను బోర్డులోకి పంపి వక్ఫ్ ఆస్తుల్ని క్రమక్రమంగా కాజేయడం అసలు ఉద్దేశ్యం. ఈ సవరణల్లో ఉన్న మరో దుర్మార్గం ఏమిటంటే%–% ఏ ఉద్దేశ్యం కోసం ముస్లింలు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేశారో, అది కాకుండా ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన పద్దుల్లో వెచ్చిస్తుందట. ఇది వక్ఫ్ మూల సూత్రానికే వ్యతిరేకం. మరో గమ్మత్తయిన విషయం ఏమిటంటే, ఎవరైతే ఇస్లాం ధర్మాన్ని ఐదేళ్ళుగా ఆచరిస్తున్నారో వారే వక్ఫ్ చేయడానికి అర్హులట. ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి ఐదేళ్ళు పూర్తికానివారు తమ ఆస్తుల్ని దానం చేస్తామంటే ఈ కొత్త చట్టం ఒప్పుకోదు. ఇది కూడా వక్ఫ్ సూత్రానికి, స్ఫూర్తికి వ్యతిరేకమే. ఎందుకంటే ఇస్లాం ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ చేయడానికి అర్హులే. కాని ఇదేమి చట్టమో ముస్లిం అయి ఉండి కూడా వక్ఫ్ చేస్తానంటే ఈ చట్టం ఒప్పుకోవడంలేదు. నిజానికిది ఒక ముస్లింను తన ధర్మపరమైన ఆరాధన చేయవద్దని అడ్డుకోవడమే. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తీ స్వేచ్ఛగా నచ్చిన మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కును కలిగి ఉన్నాడు. ఆర్టికల్ 26 ప్రకారం ప్రతి ఒక్కరూ తమ మతం శాఖలను, ధార్మిక కార్యకలాపాల కోసం సంస్థలను స్థాపించుకొని, వాటిని నిర్వహించుకొనే హక్కునూ కలిగి ఉన్నారు. రాజ్యాంగ ప్రసాదితమైన ఈ హక్కును కాలరాసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాగే ఈ సవరణ బిల్లులో మరో దుర్మార్గం%–% వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే నిర్ణయాధికారం జిల్లా కలెక్టర్లకు దఖలుపరచడం. ప్రస్తుతమైతే వివాద పరిష్కారానికి హైకోర్టు న్యాయమూర్తి నియమించిన వక్ఫ్ ట్రిబ్యునల్ ఉంది. దీన్ని కాదని కలెక్టర్లకు నిర్ణయాధికారం కట్టబెడితే వాళ్ళు పాలకులకే వత్తాసు పలికే అవకాశాలు ఎక్కువ. మసీదు, మదర్సా, దర్గా, ఈద్గా తదితరాల విషయంలో ఏ చిన్న సమస్య తలెత్తినా దాన్ని ప్రభుత్వ ఆస్తిగా కలెక్టర్లతో రాయించేసుకోవడం ప్రభుత్వాధినేతలకు పెద్ద లెక్క కాదు. ఈ విధంగా కూడా కేంద్ర సర్కారు ముస్లింల ఆస్తుల్ని కొల్లగొట్టాలని చూస్తోంది. మరో కుట్ర ఏమిటంటే, కొత్త బిల్లు ప్రకారం వక్ఫ్ భూమిని ఆక్రమించుకుని పన్నెండేళ్లుగా అనుభవిస్తున్న వ్యక్తులు ఈ సవరణల పుణ్యమా అని ఆ భూమికి యజమానులుగా మారిపోతారు. కాబట్టి వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించడమంటే, నిస్సందేహంగా ముస్లింల విలువైన ఆస్తుల్ని తేరగా కొల్లగొట్టడమే. దాతృత్వం అనే భావనను నిర్వీర్యం చేసి ఆక్రమణదారులను, కబ్జాకోరులను ఆస్తులకు యజమానులుగా మార్చాలనుకుంటున్న ఈ దుర్మార్గపు బిల్లును ప్రతిపక్షాలే గాక, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా వ్యతిరేకించి బిల్లు ఆమోదం పొందకుండా చూడాలి.

# 'మహా' విపక్షాల భవిష్యత్తు ఏమిటి?


ఈ శతాబ్దం తొలినాళ్ల మాట. మహారాష్ట్రలో బీజేపీ – శివసేన పొత్తుకు ప్రధాన కారకుడు అయిన బీజేపీ నాయకుడు ప్రమోద్ మహాజన్ (ఇప్పుడు కీర్తిశేషుడు)ను, 'కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న భారతీయ జనతా పార్టీ మహారాష్ట్రలో శివసేనకు జూనియర్ భాగస్వామిగా ఉండడానికి ఎందుకు అంగీకరించిందని' ప్రశ్నించాను. ఆయన ఇలా సమాధానమిచ్చారు: 'రాజకీయాలలో ఎవరైనా సరే తమ సమయం వచ్చే దాకా వేచి ఉండాల్సిందే. వాజపేయి ఇప్పుడు దేశవ్యాప్తంగా అందరి గౌరవాదరాలు పొందుతున్న సమున్నత నేత. అయితే మహారాష్ట్రలో బాలా సాహెబ్ ఠాక్రే నాయకత్వం అవసరం మాకు, ప్రతి ఒక్కరికీ ఉంది. ఏదో ఒక రోజు శివసేన అవసరం మాకు ఉండక పోవచ్చు. ఆ సమయం వచ్చినప్పుడు మేమే అన్నిటినీ నిర్దేశిస్తాం'. దాదాపు రెండు దశాబ్దాల అనంతరం, శివసేన అధినేత బాలా సాహెబ్ మరణించిన పన్నెండేళ్లకు, ప్రమోద్ మహాజన్ స్వప్నాన్ని బీజేపీ తిరుగులేని రీతిలో సాధించింది: మహారాష్ట్రలో ఇప్పుడు ఎదురే లేని నెంబర్ 1 పార్టీ భారతీయ జనతా పార్టీ. 2024 శాసనసభ ఎన్నికలలో సొంతంగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది ఎట్టకేలకు మిత్రపక్షాలను, ప్రత్యర్థి పార్టీలను తన అభీష్టాల ప్రకారం నిర్దేశించగలిగే, నియంత్రించగలిగే ప్రభావ ప్రాబల్యాల విజేతగా ప్రభవించింది. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన మహారాష్ట్రలో ఈ పెనుమార్పు ఎలా సంభవించింది? 1988లో పొత్తు కుదుర్చుకున్న బీజేపీ, శివసేనలు రాష్ట్ర, జాతీయ ఎన్నికలలో కలసికట్టుగా పోటీ చేసేవి. అయితే 2014లో ఈ మిత్రపక్షాలు మొట్టమొదటిసారి వేటికవే పోటీ చేశాయి. నరేంద్ర మోదీ పలుకుబడితో బీజేపీ 122 సీట్లు గెలుచుకోగా శివసేన 63 స్థానాలను స్వాయత్తం చేసుకున్నది. హిందుత్వ రాజకీయాలలో, ముఖ్యంగా మహారాష్ట్రలో ఏ పార్టీ ప్రధాన శక్తి అన్నది ఆ ఫలితాలతో స్పష్టమయింది. 2019 శాసనసభ ఎన్నికల అనంతరం కాంగ్రెస్%–% ఎన్‌సీపీ కూటమితో శివసేన కలవడంతో రాష్ట్రంలో కాషాయ కూటమి ఏకైక ప్రతినిధిగా బీజేపీ మిగిలిపోయింది. 2022లో శివసేనను చీల్చడం ద్వారా తన ఒకప్పటి మిత్రపక్షమైన శివసేనను మరింతగా బలహీనపరచడంలో బీజేపీ సఫలమయింది. తాజా శాసనసభ ఎన్నికలలో నాలుగింట మూడు వంతుల మెజారిటీతో తిరుగులేని విజేతగా నిలిచిన బీజేపీ మహారాష్ట్ర రాజకీయాలలో గుత్తాధిపత్యం చెలాయించే పరిస్థితి నెలకొన్నది. మహారాష్ట్రలో తన ఎదుగుదలకు ప్రధాన ప్రతి బంధకం కాంగ్రెస్ కాదని, ప్రాంతీయ పార్టీలే అన్న సత్యం బీజేపీకి మొదటి నుంచీ బాగా తెలుసు. పశ్చిమ మహారాష్ట్రలో అన్ని విధాల ప్రబలంగా ఉన్న సహకార సంఘాలు, వాటి



పెత్తందారులపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి నియంత్రణ ఉండగా మరాఠీ అస్మిత (ఆత్మ గౌరవం)కు శివసేన ప్రతీకగా వెలుగొందుతోంది. ముంబైలో భూమి పుత్రుల ఉద్యమంతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన శివసేన మహారాష్ట్రియన్ హిందూ అస్తిత్వం భావోద్వేగాల ఆధారంగా గ్రామీణ మహారాష్ట్రకు కూడా వ్యాపించి వేళ్లూనుకున్నది. మిత్రపక్షాలుగా ఉన్న కాలంలో కూడా బీజేపీ, శివసేనలు ఒకే (హిందూ) ఓటు బ్యాంకును స్వాధీనం చేసుకునేందుకు పోటీపడవలసివచ్చేది. పంజాబ్‌లో మిత్రపక్షమైన అకాలీదళ్ నుంచి బీజేపీకి ఇటువంటి పోటీ ఉండేది కాదు. బీజేపీ%–%శివసేన కూటమి పాతిక సంవత్సరాల పాటు ఎత్తు పల్లాలను చూసింది. మహారాష్ట్రలో వేళ్లూనుకోవడానికి శివసేన స్థానిక పలుకుబడి బీజేపీకి ఎంతైనా అవసరమయ్యేది. బీజేపీ మనుగడకు ప్రధాన ఆలంబనగా ఉన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దశాబ్దాలుగా అగ్రవర్ణ, మరీ ముఖ్యంగా బ్రాహ్మణుల నాయకత్వంలోని పార్టీగా పేరు పడింది. శివసేనతో జతకట్టడం ద్వారా సంఘ్ పరివార్ తన ప్రజాదరణను పెంచుకోగలిగింది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీని రాజ్యాధికారం ఆసరాతో బలహీనపరచడంలో బీజేపీ సఫలమయింది. ఆ పార్టీకి చెందిన ఆర్థికంగా, రాజకీయంగా శక్తిమంతులైన నాయకులు అందరిపైన దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం జరిగింది. మరి 2023లో ఎన్‌సీపీలో చీలిక సంభవించినప్పుడు పార్టీ ఫిరాయించిన నేతలు అందరూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులను ఎదుర్కొంటున్నవారే కావడంలో ఆశ్చర్యమేముంది? నాయకుల వ్యక్తిగత అధికార లాలస, దర్యాప్తు సంస్థల ఒత్తిడి, భావజాలపరమైన విభేదాల కలగలుపు ఫలితంగా శివసేనలో చీలిక సంభవించింది. కాంగ్రెస్‌తో శివసేన పొత్తు పెట్టుకోవడం ఒక ఆశ్చర్యకర పరిణామం. ఎందుకని? బాబ్రీ మసీదును కూల్చివేసిన ఘనత తమదే అని ఘనంగా చాటుకున్న పార్టీ అసలు రాముడి అస్తిత్వాన్నే అంగీకరించని పార్టీతో కలవడమేమిటి? అని శివసేన కార్యకర్తలు సహజంగానే విస్మయం చెందారు. అయోమయంలో పడ్డారు. తమ నాయకులు తమను మోసగించారని అభిప్రాయపడ్డారు. అధికార లాలస అమితంగా ఉన్న ఏక్‌నాథ్ శిందే బీజేపీ పోత్సాహంతో ఉద్ధవ్ ఠాక్రే పార్టీ భావజాలాన్ని ఉపేక్షించడాన్ని ప్రశ్నించారు. ఎదురు తిరిగారు. బాలాసాహెబ్ వారసత్వానికి తానే నిజమైన యోగ్యుడనని చాటుకున్నారు, నిరూపించుకున్నారు. ఈ పరిణామాల మధ్య ఉద్ధవ్ ఠాక్రే పార్టీని కాపాడుకునేందుకు చాలా కష్టాలు పడ్డారు. శివసేనలో చీలిక బీజేపీ తన ప్రాభవాన్ని పెంచుకునేందుకు ఒక అవకాశాన్ని కల్పించింది. నరేంద్ర మోదీ%–%అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ, వాజపేయి%–%అద్వాణీ ద్వయం పాటించిన సమ్మిళిత సంకీర్ణ ధర్మాలను క్రమంగా త్యజిస్తూ ఒక ప్రాంతీయ పార్టీతో ఏర్పాటు చేసుకున్న కూటమిలో తానే ఆధిపత్య పక్షంగా వ్యవహరించడం జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు విజయం సాధించడంతో రాష్ట్ర స్థాయి భాగస్వామ్యపక్షాలు తాను నిర్దేశించిన విధంగా వ్యవహరించేలా చేయడంలో పూర్తిగా సఫలమవుతోంది. అసోంలో అసోం గణ పరిషత్ ఇప్పుడు బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఒక జూనియర్ భాగస్వామిగా ఉన్నది. గోవాలో ఒకప్పుడు సర్వాధిపత్యంతో వ్యవహరించిన మహారాష్ట్ర వాది గోమంతక్ పార్టీ ఇప్పుడు బీజేపీకి ఒక చిన్న అనుబంధ పార్టీ మాత్రమే? కర్ణాటకలో జనతాదళ్ (ఎస్) బీజేపీ నిర్దేశించినట్లు వ్యవహరించాల్సిందే. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్న బిహార్‌లో సైతం తన సమయం కోసం బీజేపీ ఓర్పుతో వేచివున్నది. ఎన్‌డీఏలోని ఇతర భాగస్వామ్య పక్షాలు చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్ జనశక్తి, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ అనివార్యకారణాల వల్లే కూటమిలో ఉన్నాయి కాని భావజాలపరమైన ఏకీభావంతో కాదనేది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు మహారాష్ట్రలో బిగ్‌బాస్ ఎవరు అనేది ఏక్‌నాథ్ శిందే, అజిత్ పవార్‌లకు బాగా తెలుసు. మహిళలకు నేరుగా నగదు బదిలీ చేసే లడ్కీ బహీన్ పథకం ఆలంబనతో తనను తాను సామాన్యమానవుని సంక్షేమానికి మొదటి ప్రాధాన్యమిచ్చిన ముఖ్యమంత్రిగా ప్రజాదరణను పెంచుకోవడానికి సకల ప్రయత్నాలు చేశారు.


# ఇందుగలడు..అందు లేడని లేదు..సర్వం అదానీ!

రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్లుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు. అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో



చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో కూడా అదానీ–జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మెడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం బహిరంగ రహస్యమే. ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి. మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది.

# ఈ ఒక్క రోజు రాజ్యాంగంలోని కొన్ని ముఖ్య అంశాలనీ చదువుదాం...






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

నేర్చుకుందాం.......

రాజ్యాంగం రాయడానికి 2సంవత్సరాల 11నెలల 18రోజులు పట్టింది కనీసం మనం ఈ ఒక్క రోజు రాజ్యాంగంలోని కొన్ని ముఖ్య అంశాలనీ చదువుదాం...

**-భారత రాజ్యాంగం**

సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్యసమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్‌గా అవతరించింది. ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దీనికి కారణం... దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు... తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే. ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారత దేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం గా అవతరించింది.ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారు.భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తోంది."రాజ్యాంగ పరిషత్"?భారత రాజ్యాంగాన్ని తయారు చెయ్యడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్ ను ఏర్పాటు చేసారు. ఈ సభలో సభ్యులను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. సభ్యుల కూర్పు ఇలా ఉన్నది:రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు: 292భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు: 93ఛీఫ్ కమిషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు: 4ఈ విధంగా మొత్తం సభ్యుల సంఖ్య 389 అయింది. అయితే, మౌంట్‌బాటెన్ యొక్క జూన్ 1947 నాటి దేశ విభజన ప్రణాళిక కారణంగా ఈ సభ్యుల సంఖ్య 299కి తగ్గిపోయింది.రాజ్యాంగ సభ మొదటి సమావేశం ఢిల్లీలో ఇప్పటి పార్లమెంటు భవనపు సెంట్రల్ హాలులో 1946, డిసెంబర్ 9 న జరిగింది.మొత్తం 211 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.అందులో 9 మంది మహిళలు.డా.సచ్చిదానంద సిన్‌హాను సభకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.1947 ఆగష్టు 14 రాత్రి రాజ్యాంగ సభ సమావేశమై, కచ్చితంగా అర్ధరాత్రి సమయానికి స్వతంత్ర భారత శాసన సభగా అవతరించింది.రాజ్యాంగం రాతప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగష్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేసింది. డా.బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షుడు.స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది.ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాతప్రతిపై వెచ్చించింది.రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు.1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది.1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది.భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది.రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది.పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి కింది వాటిని సూత్రీకరించింది: ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంపార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థబలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థప్రాథమిక విధులుభారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులుఆదేశ సూత్రాలుద్విసభా విధానంభాషలు వెనుకబడిన సామాజిక వర్గాలుఅవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ, సవరణ విధానాన్ని కూడా నిర్దేశించింది.అవతారిక రాజ్యాంగంలో అవతారిక ప్రముఖమైనది. రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారతీయులు తమకు తాము అందివ్వదలచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల తమ నిబద్ధతను, దీక్షను ప్రకటించుకున్నారు.భారత ప్రజలమైన మేము, భారత్‌ను సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పరచాలని, దేశ పౌరులందరికీ కింది అంశాలు అందుబాటులో ఉంచాలని సంకల్పించాము:సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛ హోదాలోను, అవకాశాలలోను సమానత్వంవ్యక్తి గౌరవాన్ని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడి సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పుతామని కూడా దీక్షాబద్ధులమై ఉన్నాముబీ1949 నవంబర్ 26వ తేదీన మా రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, ఆమోదించి, మాకు మేము సమర్పించుకుంటున్నాము. మొదట్లో అవతారికలో భారత్‌ను సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. అయితే 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా ఇది సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారింది.ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలు?భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ అనేక అంశాలు ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. వాటిలో ముఖ్యమైనవిఏక పౌరసత్వంబ్రిటన్‌పార్లమెంటరీ విధానంబ్రిటన్‌స్పీకర్ పదవిబ్రిటన్‌భారతదేశంలో ప్రాథమిక హక్కులుఅమెరికా ^ప్రీం కోర్టు అమెరికా న్యాయ సమీక్షాధికారంఅమెరికాభారతదేశంలో ఆదేశిక సూత్రాలుఐర్లాండ్ రాష్ట్రపతి ఎన్నిక పద్ధతిఐర్లాండ్ రాజ్యసభ సభ్యుల నియామకంఐర్లాండ్ భారతదేశంలో ప్రాథమిక విధులురష్యాకేంద్ర రాష్ట్ర సంబంధాలుకెనడాఅత్యవసర పరిస్థితి వైమర్ (జర్మనీ)భారత రాజ్యాంగం లోని షెడ్యూళ్ళు భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి.1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ ను చేర్చగా, 1985లో 52 వ రాజ్యాంగ సవరన ద్వారా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి కాలంలో 10 వ షెడ్యూల్ ను రాజ్యాంగంలో చేర్చారు.ఆ తర్వాత 1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11 మరియు 12 వ షెడ్యూళ్ళను చేర్చబడింది.1 వ షెడ్యూల్ .......భారత సమాఖ్యలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు2 వ షెడ్యూల్ ......జీత భత్యాలు3 వ షెడ్యూల్ ......ప్రమాణ స్వీకారాలు4 వ షెడ్యూల్ ......రాజ్యసభలో రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్ల విభజన5 వ షెడ్యూల్ ......షేడ్యూల్ ప్రాంతాల పరిపాలన6 వ షెడ్యూల్ ......ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాల పరిపాలన7 వ షెడ్యూల్ ......కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన8 వ షెడ్యూల్ ......రాజ్యాంగం గుర్తించిన 22 భాషలు 9 వ షెడ్యూల్ ......కోర్టుల పరిధిలోకి రాని కేంద్ర, రాష్ట్రాలు జారీ చేసిన చట్టాలు10 వ షెడ్యూల్ ......పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం11 వ షెడ్యూల్ ......గ్రామ పంచాయతిల అధికారాలు12 వ షెడ్యూల్ ......నగర పంచాయతి, మునిసిపాలిటిల అధికారాలు.నవరణలు?రాజ్యాంగంలో మార్పులకు, చేర్పులకు, తొలగింపులకు సంబంధించి పార్లమెంటుకు రాజ్యాంగం అపరిమితమైన అధికారాలిచ్చింది. రాజ్యాంగం నిర్దేశించినదాని ప్రకారం సవరణలను కింది విధంగా చెయ్యాలి?పార్లమెంటు ఉభయసభల్లోను సవరణ బిల్లు ఆమోదం పొందాలి.సభలో హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల ఆధిక్యత, మరియు మొత్తం సభ్యుల్లో సాధారణ ఆధిక్యతతో మాత్రమే బిల్లు ఆమోదం పొందుతుంది.అయితే ప్రత్యేకించిన కొన్ని అధికరణాలు, షెడ్యూళ్ళకు సంబంధించిన సవరణల బిల్లులు పార్లమెంటు ఉభయసభలతో పాటు రాష్ట్రాల శాసనసభల్లో కనీసం సగం సభలు కూడా ఆమోదించాలి.పై విధానాల ద్వారా ఆమోదం పొందిన బిల్లులు రాష్ట్రపతి సంతకం అయిన తరువాత, సంతకం అయిన తేదీ నుండి సవరణ అమలు లోకి వస్తుంది.2012 ఏప్రిల్ వరకు రాజ్యాంగానికి 100 సవరణలు జరిగాయి. అవతారికలోను, సవరణ విధానంలోను కూడా సవరణలు జరిగాయి.

# తెలంగాణ పెరుగుతున్న చలి.. 3 రోజులు జాగ్రత్త..!!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రజలకు అలర్ట్.. తెలంగాణాలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇవాళ్టి నుంచి 3 రోజులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించారు.తెలంగాణలో చలి బీభత్సం కొనసాగిస్తోంది. రాబోయే మరో మూడు రోజుల పాటు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని రాబోయే మరో మూడు రోజుల పాటు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో 8.4 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో 9-11 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. నిన్న అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (U) లో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయింది. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల రాత్రి పూట ప్రయాణాలు చేసేవారు మానుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు అధికారులు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర

**-భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



సంగెంనవంబర్ ప్రజా స్వేచ్ఛ

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వమని,ప్రజల హక్కుల పరిరక్షణ,ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మంగళ వారం సంగెం మండల కేంద్రంలోని కుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి,ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్,న్యాయ కోవిదులు,రాజ్యాంగ నిపుణులు,స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్




నల్లబెల్లి,ప్రజా స్వేచ్ఛ

ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు.మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నల్లబెల్లి,ే ంలకుంట, లింకాలపల్లి గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసిల్దార్ ముప్పు కృష్ణ,ఐకెపి ఎపిఎం సునీత లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్,ఇస్తారు శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం,సురేష్, ఎర్రబెల్లి రఘుపతిరావు,వెంగల్దాసు రమేష్,జంగిల్ మోహన్,తేజావత్ సమ్మయ్య నాయక్,వైనాల పవన్,మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగం...

**–అవులూరి సత్యనారాయణ...**



**భద్రాచలం: ప్రజా స్వేచ్ఛ**

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26ను 'రాజ్యాంగ దినోత్సవం'గా జరుపుకొంటున్నాం. అయితే పాలన అందించే రాజకీయ పక్షాల్లో కొన్ని రాజ్యాంగ మూలాలూ, లక్ష్యాలనూ మరచి వ్యవహరించడమే బాధాకరం.టీ అమ్మిన సాధారణ పేద బాలుడు పెరిగి పెద్దవాడై ప్రధాని పదవిని పొందాడన్నా, ఒక భర్త చనిపోయిన స్త్రీ దేశ ప్రధాని అయ్యిందన్నా, అంటరానితనాన్ని ఎదుర్కొన్న జాతులు చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నాయన్నా... ఒకటేమిటి ఈ దేశంలో అంతో ఇంతో మానవ విలువలూ, ప్రజా స్వామ్యం మనగలుగుతున్నాయంటే దానికి కారణం మన రాజ్యాంగమే. భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మకమైన లిఖిత గ్రంథం. ప్రత్యామ్నాయ భావజాలంతో కూడిన దేశ అభివృద్ధికి సంబంధించిన పత్రం. దాన్ని రాయడానికి ఎందరు ఎన్ని విధాలుగా త్యాగం చేశారో మాటల్లో చెప్పడం కష్టమే. ముఖ్యంగా బాబా సాహెబ్ అంబేడ్కర్ పూర్తి సమయాన్ని, మేధస్సును రాజ్యాంగ రచనపై కేంద్రీకరించి తన ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టారు.395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్ళు (ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు), 22 భాగాలతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అవతరించింది మన రాజ్యాంగం. 11 సార్లు సమావేశమైన రాజ్యాంగ సభ 165 రోజుల పాటు సాగింది. 114 రోజులు ముసాయిదా రాజ్యాంగం గురించి చర్చ జరిగింది. 1946 డిసెంబర్ 9న మొట్టమొదటి సమావేశం జరిగితే 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచన సభ డ్రాఫ్టింగ్ కమిటీని ఎన్నుకుంది. 7,635 ఆర్టికల్స్ సవరణలను సభ ముందు ఉంచగా 2,473 సవరణలను ఆమోదించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాగాన్ని ఆమోదించింది. మారుతున్న దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు కల్పించడం విశేషం. ప్రస్తుతం సెప్టెంబర్ 2023 వరకు 106 సవరణలు జరిగాయి. అయితే రాజకీయపార్టీలు, నాయకుల పనితీరు రాజ్యాంగం ఆశించిన విధంగా కాకుండా రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉండటమే బాధాకరం. బహుళ జాతులూ, సంస్కృతులూ, మతాలూ, కులాలూ ఉన్న దేశంలో 'ఒకే దేశం– ఒకే జాతి' అనే ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో అనేక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రాల హక్కులను కాలరాసి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సమాఖ్య విధానానికి తూట్లు పొడుస్తోంది. రైతు వ్యతిరేక చట్టాలు, పౌరహక్కులను కాలరాసే చట్టాలు, మైనారిటీ వ్యతిరేక చట్టాల రూప కల్పనకు పాటుపడుతూ రాజ్యాంగ మూల సూత్రా లకు విరుద్ధంగా వ్యవహరిస్తోందనే విమర్శ ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది.భారతదేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదన్నది వాస్తవం. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనేది ఇటీవలి ప్రజా స్వామ్యవాదుల ప్రధాన ఆందోళన. నిజంగా అదే జరిగితే దేశం సౌభ్రాతృత్వం కోల్పోయి... స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుంది. 'నేను ఎంతో కష్టపడి సాధించిన ఈ హక్కుల గిడారును చేతనైతే ముందుకు తీసుకుని వెళ్ళండి లేదా అక్కడే వదిలి వేయండి.అంతేకానీ వెనక్కి మాత్రం లాగవద్దు' అన్న బాబా సాహెబ్ మాటలు గుర్తెరిగి ప్రతి భారతీయుడూ బాధ్యత గల పౌరునిగా రాజ్యాంగాన్ని యథాతథంగా అంగీకరించాలి. తదనుగుణంగా వ్యవహరించాలి. భారతదేశం ఊపిరి, గౌరవం, ఉనికి రాజ్యాంగంలో నిక్షిప్తమై... దేశ ప్రజల గుండె చప్పుడై ఉంది. కావున యావత్ భారత ప్రజల పవిత్ర గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రాథమిక బాధ్య తగా ఉండాలి అని కోరారు.

## సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్





**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**

జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ మంగళవారం డివిజన్ పరిధిలోని భూదేవి వీల్స్ డి బ్లాక్ లో దాదాపు 26 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన, సిసి రోడ్డు, 7లక్షల రూపాయలు చేపట్టిన యూజీడీ పనులను పూర్తి అయినా పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్. డి 2 బ్లాక్ శ్రీకాంత్ రెడ్డి. యాదగిరి శ్రీనివాస్ కృష్ణ తిరుమల్ రెడ్డి రామస్వామి జూపల్లి వెంకటేశ్వరరావు సత్యనారాయణ అంజయ్య రామదాసు గౌడ్. నాయకులు. విట్టల్ ముదిరాజ్. సి హెచ్ . దాసు. త్రివేణి. మురళి. శ్యామల రావు. మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపాయి నగర్ లో శ్రీ చింతల అక్షిత్ మణికంఠ గురుస్వామి, రాంబాబు, నాగ తేజ, రామతేజ, నాగరాజు, నర్సింగరావు స్వామి ఆధ్వర్యంలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ వైభవ్వేతంగా జరిగింది. స్వాముల శరణుఘోషల మధ్య భజనలు కీర్తనలు పడుతూ పడి పూజ చేశారు. శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని అన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కేశవ పంతులు, భజన గంగపుత్ర నర్సింగ్ రావు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు, దామోదర్ రావు, వడ్డేపల్లి రంగారావు, రామకృష్ణ గౌడ్ , జర్నలిస్టులో పరమేష్, నాగరాజ్ యాదవ్, స్థానికులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, అల్లు భగవాన్, ప్రభాకర్, గోపి చారి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహాసభ కరపత్రాలను విడుదల చేసిన అదనపు కలెక్టర్ మోతిలాల్



**చెన్నూర్, ,ప్రజా స్వేచ్ఛ**

ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల ప్రథమ మహాసభల కరపత్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్ మాట్లాడుతూ.. నవంబర్ 29న హైదరాబాదులోని భాస్కర ఆడిటోయం, బిర్లా సైన్స్ సెంటర్ బిర్లా మందిర్ రవీంద్ర భారతి ఎదురుగా హైదరాబాదులో జరగనున్న దళిత, గిరిజన జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మహాసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇచ్చే ఇండ్ల స్థలాల విషయంలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో దళిత, గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100శాతం రాయితీ కల్పించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో 70శాతం గాయత్రి కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకంలో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ శ్రీనివాస్, తలారి సమ్మయ్య, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు..!!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




**,ప్రజా స్వేచ్ఛ** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసింది కేంద్రం. అందులో రాజ్యాంగ పరిషత్ చర్చలు, నివేదికలు అందుబాటులో ఉంటాయని కేంద్ర సాంస్కృతిక శాఖ పేర్కొంది.నవంబర్ 26 నుంచి ఏడాది పొడవునా వేడకలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అయితే మంగళవారం పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగే 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి దౌప్రది ముర్ము అధ్యక్షత వహించనున్నట్లు తెలిపింది.మంగళవారం నుంచి ఏడాది పొడవునా జరిగే వేడుకల్లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్ర సంస్కృతిక శాఖ వెల్లడించింది. ఈ మేరకు నగరాలు, గ్రామాలు, పాఠశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను సామూహికంగా చదివించే కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.నవంబర్ 26న జరిగే రాజ్యాంగ దినోత్సవం కేవలం పార్లమెంటులో జరుపుకునే వేడుక మాత్రమే కాదని, ఇది దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించే వ్యక్తులుగా అందులోని విషయాలను దేశ ప్రజల ముందుకు తీసుకువస్తున్నామన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించనున్నట్లు కిరెన్ రిజిజు పేర్కొన్నారు.రాజ్యాంగంపై వెబ్‌సైట్, ఏడాది పొడవునా సంబరాలుభారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం https: //consti-tution75.com పేరిట ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. అందులో రాజ్యాంగ పరిషత్ చర్చలు, నివేదికలు అందుబాటులో ఉంటాయని కేంద్ర సాంస్కృతిక శాఖ పేర్కొంది. నేటి నుంచి ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా నగరాలు, గ్రామాలు, పాఠశాలల్లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. దానికి సంబంధించిన వీడియోలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి ధ్రువపత్రాలు పొందొచ్చని వివరించింది.రాజ్యాంగంపై వెబ్‌సైట్, ఏడాది పొడవునా సంబరాలు

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# బేటీ బచావో బేటీ పడావో గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్,ప్రజా స్వేచ్ఛ**

జిల్లా మహిళా శిశు సక్షేమశాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపేట్ మండలంలో భేటీ బచావో భేటీ పడవో గోడపత్రికను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆవిష్కరించారు.నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల బాలికల హక్కులను కాపాడటం,చట్టాలు అమలు అయ్యేలా చూడటం,బాల్యవివాహాలు,బాలల అక్రమ రవాణా జరుగకుండా చూడటం ప్రతిఒక్కరికి బాధ్యత అన్నారు.ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి కనుక ప్రతీ తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను బాధ్యతగా చదివించి ఉన్నతులుగా తీర్చి దిద్దాలి అన్నారు.18 ఏళ్ళు నిండిన తర్వాతనే ఆడపిల్లకు పెళ్లిచేయాలి అన్నారు. ఆడపిల్లల రక్షణకు హెల్ప్ లైన్ 181,1098 నంబర్ కు సంప్రదించాలి అన్నారు.చదువుతోపాటు బాల బాలికలకు అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి అవసరం అన్నారు.అనంతరం బాలిక పేరుతో మొక్కను నాటారు.ఈ కార్యక్రమలల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి






పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కర్,ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, ఐకేపీ ఏపీఎం వంశిక్రిష్ణ, సూపర్వైజర్ జమున,DHEW జెండర్ స్పెషలిస్ట్ విశాల,ఫైనాన్సియల్ స్పెషలిస్ట్ పి.నర్సింలు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# నిన్న వాంకిడి- నేడు మాగానూరు- రేపు- - -?





**-రాష్ట్రంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల భోజనాల్లో ఎంజరుగుతుంది**
**-వంట వార్పు సమయంలో శుభ్రతలు లేని కారణంగా**
**-ప్రభుత్వ సరఫరా చేసిన వంట సామగ్రి నాణ్యత లోపాలు**
**-సంఘటనల నేపథ్యంలో నైనా ప్రభుత్వం స్పందిస్తుందా**

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి రోజు రోజుకు దిగజారుతుంది. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. పైగా విద్యార్థులు తినే ఆహారం కలుషితం కావడం వల్లే విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన జరిగింది. కాగా మంగళ వారం నాడు నారాయణపేట జిల్లా మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మిడే డే మీల్స్ లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. కాగా మాగానూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు.తల, కడుపు నొప్పితో విలవిలలాడిన విద్యార్థులు అస్వస్థతకు గురైన వారిని మక్తల్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. 20మంది పైగా విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. కాగా అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఇప్పటికే సోమవారం గిరిజన హాస్టల్ విద్యార్థిని మృతి చెందిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. అయితే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చౌదరి శైలజ అనే విద్యార్థిని ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన తెలిసిందే.


## కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం...



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
కే పి హెచ్ బి డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కే పి హెచ్ బి 3వ, ఫేజ్ సాయి వినయ్ మిల్క్ బూత్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం జరిగింది. కాలనీవాసులు, 100/-రూ రుసుము చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుంద నీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, కిషోర్ కేతినేని, జాస్తి రమాదేవి, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, తెలుగు యువత నాయకులు కాకర్ల గోపికృష్ణ, కొల్లూరి శ్రీదేవి, మదన్మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వేల్ గురుకుల విద్యాలయంను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోమటి రెడ్డి





మునుగోడు ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్రంలో మొదటి గురుకుల విద్యా సంస్థ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సమస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహరావు ఏర్పాటు చేశారు. నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలోని మొట్టమొదటి గురుకుల పాఠశాలను నూతనంగా రూ . 20 కోట్లతో నిర్మించిన నూతన పాఠశాల భవనలను మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధ వారం నాడు ప్రారంభించనున్నారు. కాగా సర్వేల్ గ్రామంలో అ గ్రామ వాసి భూదానోద్యమ నాయకులు మద్ది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు సూచన మేరకు గురుకుల విద్యాలయంను ఏర్పాటు చేశారు.1971 వ సంవత్సరంలో 45 ఏ క్కరాల భూ సేకరణ స్థలంలో అప్పుడు నిర్మించిన విద్యాలయ భవనాలు శిథిలవ్యవస్థ లోకి వచ్చాయి దీంతో 20 కోట్ల వ్యయం తో నిర్మించిన నూతన విద్యాలయ భవనం నిర్మాణం ను ప్రారంభించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.

## ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయాలకు తావులేదు..**
**-ఆరు గ్యారెంటిల అమలే లక్ష్యం**
**-కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీలో మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి**



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో మూడు కోట్ల 54 లక్షల షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ప్రజలు ఆశతో ఉంటారని ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎలాంటి పక్షపాత ధోరణి ఉండదని అలా ఎవరైనా భావిస్తే వారి భ్రమే అవుతుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో సైతం ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, మహమ్మద్, మేకల రమేష్, మధు గౌడ్, లక్ష్మినారాయణ, మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్,అక్బర్, శివ చౌదరి, నలిని కాంత్,భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..**



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
ఈనెల 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 29 న జరిగే దీక్ష దివాస్ సన్నాహక సమావేశానికి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తెలంగాణ భవన్ లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రిలు మహమూద్ అలీ, పటోళ్ల సబిత ఇంద్ర రెడ్డి తోపాటు మాజీ కార్పొరేటర్ సాయిబాబా, రవి యాదవ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ నవంబర్ 29 న తెలంగాణ గురించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాడు టిడిపి పార్టీలో ఉండి తెలంగాణ కెసిఆర్ వల్లనే వచ్చిందని సోనియా గాంధీ బలి దేవత అని అన్నారు. అనుకోకుండా నేడు ముఖ్యమంత్రి అవగానే మతిస్థిమితం కోల్పోయినట్టు సోనియా గాంధీ దేవత అని తెలంగాణ ఇచ్చిందని కేసీఆర్ వల్ల కాదని అనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసే విధంగా చేసి ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగి కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని గుర్తొచ్చే విధంగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రామకృష్ణ, అల్వాల్ గిరిబాబు, మనీష్, పర్వతాల సతీష్ కుమార్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య పురి తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**-కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ లు**




నల్గొండ ప్రజా స్వేచ్ఛ
రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం, వింజమూరు (ధైర్యపురి తండా) లో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ నేనవత్ ఆహ్వానం మేరకు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మునుగోడు నియోజకవర్గం ఎంఎల్ ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన లో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాస అభిషేక మహోత్సవం



ప్రజా స్వేచ్ఛ తుర్కయాంజల్.
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యాంజాల లో కార్తీక మాసం నాలుగవ మంగళవారం సందర్భంగా మంగళ వారం పంచామృతాలతో అభిషేకం కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్తీకమాసం మొదటి మంగళవారం పండ్లతో అలంకరణ రెండవ మంగళవారం కూరగాయలతో అలంకరణ మూడవ వారం పూలతో అలంకరణ ఆఖరి మంగళవారం రోజు కావడంతో వస్త్రాలంకరణతో అలంకరణ చేసిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అభిషేకం కార్య క్రమంలో పాల్గొని వస్త్రాలంకరణ చేసిన తర్వాత స్వామివారికి నైవేద్యం .అర్చన హారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు

## భారత రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తి బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు



తూర్కయంజాల్ ప్రజా స్వేచ్ఛ
భారత రాజ్యాంగం పార్లమెంట్ లో సమర్పించిన రోజును పురస్కరించుకొని యంజాల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంజాల్ కూడలి లో ఉన్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పులామాలలు వేసిఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సారద్యంలోని నరేంద్రమోది గారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఏడు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజా సామ్యామైన భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మహానుభావుడు డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధన కోసం మనం నిరంతరం కృషి చెయ్యాలని ఇదే మనం అంబెద్కర్ గారికిచ్చే గొప్ప నివాళి అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్, కొండ్రు పురుషోత్తం, రాష్ట్ర బిజెపి నాయకులు పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ నోముల కార్తిక్ గౌడ్ ఎస్టీ మోర్చారాష్ట్ర నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ నాయకులు బొడ్డు సుక్కయ్య నైలారం బాబు నాయిని సంజీవ రెడ్డి మాధు శ్రీకాంత్ రెడ్డి కంచనాని దాస్ దారా వెంకటేష్ మరియన్న బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



# నన్ను సెకండ్‌హ్యాండ్ అన్నారు

నాగచైతన్యతో విడాకుల గురించి సమంత తాజాగా మరోసారి స్పందించారు. డివోర్స్ తర్వాత తనపై చాలా రూమర్స్ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నో ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చారు. కొందరు తనను 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ.. 'విడాకులు తీసుకుంటే దాన్ని జనం ఫెయిల్యూర్‌గా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కష్టంగా ఉంటుంది. పెళ్లైన నాలుగేళ్లకే చైతన్యతో విడాకులు తీసుకున్న తర్వాత నేను ఎన్నో తీవ్రమైన ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నా. నన్ను కొందరు 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారు. నాపై చాలా రూమర్స్ వచ్చాయి. ఎన్నో అబద్ధాలు వ్యాప్తి చెందాయి. అవన్నీ నిజం కాదని చాలా సార్లు బయటకు వచ్చి చెప్పాలని అనిపించింది. కానీ చెప్పడం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని ఆగిపోయాను' అంటూ సామ్ చెప్పుకొచ్చింది.





## తగ్గేదేలే.. భారీ రన్ టైంతో వస్తున్న 'పుష్ప 2'

మరో 9 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అవ్వగా.. విడుదల చేసిన ట్రైలర్‌తో పాటు కిస్సిక్ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.పుష్ప రన్ టైం దాదాపు 3.21 గంటలు అని తెలుస్తుంది. ఇందులో ఫస్ట్ ఆఫ్ 1.40 నిమిషాలు, సెకండ్ ఆఫ్ 1.51 నిమిషాలు అని తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో శ్రీలీల

టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప 2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్‌స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.



## ఇక్కడ ప్రతిదీ కష్టమే

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్‌లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించుకోవాలనుకుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్‌కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలనుకుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేననుకుంటున్నానంది. మీరు ప్రతిభావంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్‌లో చోటు సంపాదించుకోవడానికి కూడా టైం పడుతుంది. కాబట్టి ప్రతిదీ కొంచెం కష్టంతోనే కూడుకుని ఉంటుందని చెప్పుకొచ్చింది.




## నితిన్ 'రాబిన్‌హుడ్' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ (%=శీఎఱఅష్ట్రశీశీ%). భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస అప్‌డేట్స్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ఫస్ట్ సింగిల్‌ను వదిలింది. ఈ మూవీ నుంచి వన్ మోర్ టైం అంటూ సాగే పాటను విడుదల చేసింది. 'లుక్కిస్తే చాలు లక్కీగా ఫీల్ అవుతాను.. వన్ మోర్ టైం..' ఫుల్ స్టైలిష్ గా సాగింది ఈ పాట. ఇక ఈ పాటకు జీవి ప్రకాశ్ సంగీతం అందించగా.. కృష్ణకాంత్ లిరిక్స్.. జీవి ప్రకాశ్, విద్య వోక్స్ కలిసి పాడారు. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492